తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

4 మార్చి 2025

సంపుటి : 249

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




తరంగాలు
జాతీయ దినపత్రిక
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : దర్శం నారదాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
4 మార్చి 2025
సంపుటి : 249
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## అయోధ్యపై ఉగ్రకుట్ర

- భగ్నం చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, తరంగాలు**
అయోధ్యలోని రామాలయంతోపాటు పలు మతపరమైన సంస్థలపై దాడికి ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఈ కుట్రను గుజరాత్ పోలీసులు భగ్నం చేశారు. గుజరాత్‌కు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు హర్యానాలోని ఫరీదాబాద్‌లోగల పాలి ఏరియాలో ఒక టెర్రరిస్టును అరెస్టు చేశారు. అతని నుంచి రెండు గ్రెనేడ్‌లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర ఏజెన్సీలు, ఫరీదాబాద్ -మిగతా 2 లో




# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం



**కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఎపి**

- తెలంగాణ నికర జలాలలకు తీరని అన్యాయం
- కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్తో సీఎం రేవంత్ భేటీ
- పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ


**న్యూఢిల్లీ,తరంగాలు**
కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని -మిగతా 2 లో



## గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

### గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ

**గాంధీనగర్,**
ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ -మిగతా 2 లో




## కాంగ్రెస్ హిందూవ్యతిరేక పార్టీ

- అయోధ్య, కుంభమేళాకు హాజరు కాని నేతలు
- విమర్శలు ఎక్కుపెట్టిన బీజేపీ

**న్యూఢిల్లీ,తరంగాలు**
కుంభమేళా, అయోధ్య కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరు కాకపోవడంపై బీజేపీ మరోమారు విమర్శలు గుప్పించంది. బిజెపి, కాంగ్రెస్ మధ్య మరోసారి మాటల యుద్ధం నడుస్తోంది. ప్రధాని మోడీ గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా కాంగ్రెస్‌పై బీజేపీ మాటల దాడి చేసింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గేలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించింది. -మిగతా 2 లో



## కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

- జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం
- తమిళనాడు సీఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు


**చెన్నై,తరంగాలు**
లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపిదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు

## సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్

- బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు
- తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు
- ఏ ప్రమాదం జరగాకుండా 12 కిలో.మీ తవ్విన చరిత్ర బీఆర్ఎస్‌ది : కేటీఆర్



**హైదరాబాద్,తరంగాలు**
ఎస్ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, -మిగతా 2 లో




## రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

- విద్యార్థులు 8.45 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు రావాలి
- 1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- 9.96 లక్షల మంది దరఖాస్తు
- కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షణ
- ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య

**హైదరాబాద్**
రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య చెప్పారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని వివరించారు. ఈనెల 25 -మిగతా 2 లో




## బీఆర్ఎస్‌తో కేంద్ర మంత్రుల లోపాయికారి ఒప్పందం

-తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్

- మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్-తరంగాలు**
బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందం చేసుకున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని టీపీసీసీ అధ్యక్షులు -మిగతా 2 లో

## అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

- ఆనోరా మూవీకి అవార్డులు పంట
- అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపీక

**లాస్ఏంజిల్స్,తరంగాలు**
యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ -మిగతా 2 లో



# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

(మొదటి తరువాయి)

కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క - సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. 'తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం తెలిపారు. 'బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం' అని ఉత్తమ్ మీడియాకు వివరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చేప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు.

# సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్

(మొదటి తరువాయి)

నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005-2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత



కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ


(మొదటి తరువాయి)

నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్దానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమో÷-డలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, డోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది.ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా-2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం.

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి తరువాయి)

వరకు జరిగే ఈ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని అన్నారు. విద్యార్థులు ఉదయం 8.45 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఉదయం తొమ్మిది తర్వాత ఐదు నిమిషాలు ఆలస్యమైనా అంటే 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 4,88,448 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 5,08,523 మంది కలిపి మొత్తం 9,96,971 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారని




వివరించారు. వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 400, ప్రభుత్వరంగ కాలేజీల్లో 242, ప్రయివేటు కాలేజీల్లో 861, స్కూళ్లు, ఇతర కాలేజీల్లో 29 ఉన్నాయని అన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడం కోసం 1,532 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 1,532 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 29,992 మంది ఇన్విజిలేటర్లు, 72 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, 124 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించామని వివరించారు. ఇంటర్ బోర్డు నుంచి పరిశీలకులను నియమించామని చెప్పారు.

## అయోధ్యపై ఉగ్రకుట్ర

(మొదటి తరువాయి)

ఎస్‌టీఎఫ్ తో కలిసి సంయుక్తంగా గుజారాత్ ఏటీఎస్ ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది. టెర్రరిస్టుల టా÷-గ్గ÷ట్‌లలో అయోధ్య రామమందిరంపై దాడి చేయడం కూడా ఒకటిగా ఉన్నట్టు పోలీస్ వర్గాలు తెలిపాయి. కాగా ఫరిదాబాద్‌లో అరెస్టయిన టెర్రరిస్టు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అబ్దుల్ రెహ్మాన్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్‌లను నిర్వీర్యం చేశారు. రెహ్మా?న్‌కు టెర్రరిస్టు సంస్థలతో ఉన్న సంబంధం, అతని టా÷-గ్గ÷ట్‌కు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు అతడిని గుజరాత్‌కు తరలిస్తు?న్నారు. రెహ్మాన్ అరెస్టుతో భారీ ఉగ్రదాడి కుట్ర భగ్నమైనట్టు పోలీసులు చెబుతున్నారు. కాగా ఉగ్రవాదుల జాడ కోసం గుజరాత్ ఏటీఎస్ చేపట్టిన సెర్చింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. అబ్దుల్ రెహ్మాన్ అరెస్ట్ ద్వారా అయోధ్య రామాలయంపై దాడికి కుట్ర పన్నినట్లు బయటపడటంతో అయోధ్యలో హై అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా రామాలయం దగ్గర భద్రతను పటిష్టం చేశారు.

## గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

(మొదటి తరువాయి)

అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃచిఒ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం. ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

## కాంగ్రెస్ హిందూవ్యతిరేక పార్టీ

(మొదటి తరువాయి)

2024లో అయోధ్య రామాలయ ప్రారంభోత్సవానికి వారు హాజరకాలేదు. 2025లో మహా కుంభమేళాకు కాంగ్రెస్ నాయకులు హాజరుకాలేదని.. వాళ్లంతా హిందూ వ్యతిరేకులని బీజేపీ ధ్వజమెత్తింది. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఫొటోలు పెట్టి విమర్శలు చేసింది. రాహుల్ గాంధీ కుటుంబం మొత్తం హిందూ మతాన్ని వ్యతిరేకిస్తుంది. వారు బాబర్ నిర్మించిన మసీదుకు మూడుసార్లు వెళ్లారు కానీ రాముడి ఆలయంలో శ్రీరాముని దర్శనం కోసం వెళ్లలేదు. రాహుల్ గాంధీ తరచుగా రాయ్‌బరేలికి వెళ్తారు. కానీ ఆయన ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా జరిగే ప్రదేశానికి వెళ్లలేకపోయారు. ఇది కేవలం 2 గంటల రెండు నిమిషాల 120 కి.మీ. దూరంలో ఉంది' అని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పేర్కొన్నారు ఇక హిందీ పోస్టులో బీజేపీ మరో విమర్శ చేసింది. 'శతాబ్దాల పోరాటం మరియు నిరీక్షణ తర్వాత అయోధ్యలో ఒక గొప్ప రామాలయం నిర్మించబడింది. మోడీ చేతుల మీదుగా జనవరి 22, 2024న రామ్‌లాలా ప్రాణ ప్రతిష్ట జరిగింది. కానీ ఆలయ నిర్మాణాన్ని ఎప్పుడూ వ్యతిరేకించే కాంగ్రెస్, రాహుల్ గాంధీ ఆహ్వానం అందుకున్న తర్వాత కూడా వేడుకకు హాజరు కాలేదు. కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును సంతృప్తి పరచుకోవడానికి హిందువుల మనోభావాలను ఎప్పుడూ దెబ్బతీస్తుంది' అని బీజేపీ పేర్కొంది. బీజేపీ విమర్శలను మల్లిఖార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే ఖండించారు.

## కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు.

## బీఆర్ఎస్‌తో కేంద్ర మంత్రుల లోపాయికారి ఒప్పందం

(మొదటి తరువాయి)

మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో గెలిచిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఏనాడైనా ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి నిధులు తీసుకొచ్చారా? అని ప్రశ్నించారు. కేంద్ర వైఖరి కారణంగానే మెట్రో పనులు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం సహకరించడం లేదని విమర్శించారు. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ గురించి కూడా రాజకీయాలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. ఆదిలాబాద్, భద్రాచలం, నిజామాబాద్ ఎయిర్ పోర్టులు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించలేదని బీజేపీ కేంద్ర మంత్రులే చెబుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అన్ని విధాల సహకరిస్తున్నా వారే రాజకీయాలు చేస్తున్నారన్నారు.


వర్ధన్నపేట శాసన సభ్యులు, మాజీ ఐపిఎస్ అధికారి
గౌ॥శ్రీ కెఆర్. నాగరాజు గారికి
జన్మదిన
శుభాకాంక్షలు...
అబ్బిడి రాజిరెడ్డి
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వర్ధన్నపేట
ఎద్దు సత్యనారాయణ
మండల కాంగ్రెస్ అధ్యక్షులు వర్ధన్నపేట
పోశాల వెంకన్న గౌడ్
జిల్లా కాంగ్రెస్ నాయకులు








# పదవ తరగతి పరీక్షల సమయం గురించి ఎంఇఓకి వినతి

## ఆత్మకూరు(ఎం)మండల భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో



**ఆలేరు ఆర్సీ, మార్చి 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఈ సంవత్సరం జరగబోయే పదవ తరగతి ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ సమయమును మధ్యాహ్నం 12:15 నుండి 3:15 వరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చడాన్ని ఖండిస్తూ. పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం విరామం లేకుండా పరీక్షలు నిర్వహించడం సరికాదని వెంటనే ఇంతకుముందు 10-00గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకు ఏవిధంగా అయితే పరీక్షలు నిర్వహించారో అదేవిధంగా కొనసాగించాలని ఆత్మకూరు(ఎం)మండల యువమోర్చా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బీజేవైఎం యువమోర్చా మండల అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్యగౌడ్ ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అంబోజు ఆంజనేయులు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బండారి సాయి కుమార్, నర్సింహారావు, యస శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# కోటగుళ్ల కు బంగారు అభరణాలు బహుకరించిన ఎన్ఆర్ఐ దంపతులు





**గణపురం మార్చి 3 తరంగాలు:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు రూ. ఒక లక్ష 21 వేల విలువైన రెండు బంగారు గొలుసులను గణపురం మండల కేంద్రానికి చెందిన అట్లూరి జగన్ మోహన్ రావు ఉదయలక్ష్మి దంపతుల కూతురు, అల్లుడు అమెరికాలోని కాలిఫోర్నియా షానోజ్ లో నివాసం ఉంటున్న ఉయ్యూరు రామకృష్ణ శిల్పా చౌదరి



దంపతులు సోమవారం స్వామివారికి అమ్మవారికి బహుకరించారు. మొదట స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం బంగారు అభరణాలను స్వామివారికి అమ్మవారికి అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి బంగారు అభరణాలు అందజేసిన ఎన్ఆర్ఐ దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ఆపదలో ఆదుకునే నాయకుడు జడల యశిల్ గౌడ్

### -జె వై జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆలేరు ఆర్సీ, మార్చి 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం మామిళ్ళ గూడెం( పెద్దరావుపల్లి) కి చెందిన ముచ్చపోతుల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా వాసి,జెవైజి ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జడల యషీల్ గౌడ్ వారి సహకారంతో యషీల్ అన్న యువసేన చుక్క వంశీకృష్ణ మాజి వార్డ్ సభ్యులు చేతులు మీదుగా మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారి పిల్లల చదువుల కొరకు భవిష్యత్తులో తన వంతు సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారితోపాటు మృతుడి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు యశిల్ అన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, మార్చి 3, ( తరంగాలు):** నూతన దంపతులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆశీర్వదించారు. చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామం బీమలా తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు గూగులోత్ భద్రు-పద్మ దంపతుల కుమారుడు దేవేందర్-సునీతల రిసెప్షన్ వేడుకకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట భూక్య సురేష్,బాధవత్ వీరు కల్ నాయక్,తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ బీమా నాయక్, రవి, శ్రీను, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది పరామర్శ



**నర్సంపేట/దుగ్గొండి మార్చి 03 తరంగాలు:** మండలంలోని దేశాయిపల్లె గ్రామానికి చెందిన బొమ్మేనా ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం దేశాయిపల్లె గ్రామంలో ని వారి ఇంటికి వెళ్లి ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఐలయ్య కుమారులు బొమ్మేన సాంబయ్య, బొమ్మేన పైడి లతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుడుతాల రాజీరు, మాజీ ఎంపీటీసీ మోర్తాల రాజు, మాజీ సర్పంచ్ పాశం పోశాలు, చల్ల కిషన్, బూసారి రమేష్, మోర్తాల రఘు, నల్లబెల్లి శోభన్, కందికొండ రవీందర్, బొమ్మన శోభన్, రవి, బుస మొగిలి, కొల్లూరి కిషన్, రమేష్ తో పాటు తదితరులు ఉన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష

**నర్సంపేట మార్చి 03 తరంగాలు:** మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కొత్త లక్ష్మీనారాయణ మూడు రోజుల జైలు శిక్షతోపాటు 1000 రూపాయల జరిమానా విధించినట్లు నర్సంపేట సర్కిల్ ఇన్స్ పెక్టర్ డి. రమణమూర్తి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ చెన్నరావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన అరవింద్ మరియు నర్సంపేటకు చెందిన నాగరాజు మద్యం సేవించి వాహనం కడుపుతో పోలీస్ చెకప్ లో భాగంగా పట్టు పడగా వారిని కోర్టులో హాజరు పరచగా ఇద్దరికీ మూడు రోజుల జైలు శిక్షతోపాటు 1000 రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని జైలుకు తరలించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్ పెక్టర్ రమణమూర్తి తెలిపారు.

## వినికిడి సమస్యను సకాలంలో గుర్తించాలి

### వైద్యాధికారి డాక్టర్ సరోజ






**ంచెన్నారావుపేట,మార్చి 3, (తరంగాలు):** చెన్నారావుపేటమండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వినికిడి సమస్యలతో బాధ పడుతున్న వారిని సకాలంలో గుర్తించటం ద్వారా వారిని చెవి సమస్య నుండి దూరం చేయవచ్చని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు చిన్న పిల్లల్లో ఈ సమస్యను ప్రాథమిక స్థాయిలోనే గురించి వైద్యుల సలహాలతో సమస్యను అధిగమించవచ్చు అని అన్నారు. వైద్యుల సలహా మేరకు వినికిడి యంత్రాలు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ సువార్త, స్టాఫ్ నర్స్ హేమలత, ఫార్మసీస్టు లీలరాణి, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పులే, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నిరంతరం పోరాటం.




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 03 (తరంగాలు)** మహాత్మ జ్యోతి రావు పులే, బి ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కేవిపిఎస్ సంఘం పోరాడుతుందని కేవీపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి అన్నారు. రెండు రోజులుగా మహబూబ్ నగర్ జిల్లాలోని అరుంధతి భవనంలో జరుగుతున్న రాష్ట కమిటీ సమావేశాలకు హాజరై ఈ రోజు ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాజ్యాన్ని మార్చాలనే కుట్ర జరుగుతోందని ఆ కుట్రను పులే,అంబేద్కర్ వాదులు ఐక్యంగా తిప్పి కొట్టాలని అన్నారు ఒక వైపు అంబేద్కర్ ను మొక్కుతూ మరో వైపు ఆయన ఆశయాలను నిరుగరుస్తున్నారని అన్నారు దళితులు మేదావులు అంబేద్కర్ వాదులు ఐక్యంగా ఉండి పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కీ పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**ఆలేరు ఆర్సీ, మార్చి 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్-సువర్ణ దంపతులకు సోమవారం రోజున వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా వారు యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కరువు రక్కసి తాండవించకుండా చూడాలని, మంచి వర్షాలు కురిసి రైతులు పాడిపంటలుతో అభివృద్ధి సాధించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## కోటగుళ్ళలో భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి దంపతుల పూజలు





**గణపురం మార్చి 3 తరంగాలు** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం భూపాలపల్లి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి, సుచరిత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దంపతులను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ ఐ సాంబమూర్తి జన్మదిన సందర్భంగా అర్చకులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## లొంగిపోయిన 14 మంది మావోయిస్టులు..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మార్చి3,తరంగాలు :**
కొత్తగూడెం: 14 మంది మావోయిస్టులు బీజాపూర్ పోలీసులకు లొంగిపోయారు. వీరు ఛత్తీస్‌గడ్‌లోని బీజాపూర్, సుక్మా జిల్లాలకు చెందిన వారిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గుర్తించారు.'ఆపరేషన్ చేయూత' కార్యక్రమం ద్వారా అమాయక గిరిజన మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలిపేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తెలుసుకుని అడవులను వదిలిపెట్టి మావోయిస్టులు వస్తున్నట్లు తెలిపారు..

## మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారి చొరవతో మాజీ మార్కెట్ చైర్మన్ మద్దిరేవులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నీటి సమస్య పరిష్కారం



**అన్నమయ్య జిల్లా మార్చి3,తరంగాలు**
రాయచోటి నియోజకవర్గం అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామం లోని రామాపురం నందు వాల్మీకిపురం నందు రాష్ట్ర. రవాణా. యువజన. క్రీడల శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లె మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంచినీటి బోరు వేయడం జరిగినది ఈ బోరు నందు 3. ఇంచుల నీళ్లు పడడం జరిగినది అదేవిధంగా ఎన్నో గ్రామాలకు నీటి సమస్యను లేకుండా చేస్తామని ప్రజలందరికీ అండదండగా ఉంటామని ప్రజలకు అందుబాటులో ఉంటామని మరి ముఖ్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తామని చెప్పింది చెప్పినట్టు చేస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి వాల్మీకిపురం నాయకులు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో సరస్వతి పల్లి గ్రామం టిడిపి నాయకులు దామోదర్ నాయుడు చెన్నూరు బాబు సాకే వెంకటరమణ మహబూబ్ బాషా టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది

## ప్రజావాణి లో దరఖాస్తులు.



**మెదక్.మార్చి3,తరంగాలు :**
జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 24 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన పోలీస్ కానిస్టేబుల్ కు ఎక్స్ గ్రేషియా.



**మార్చి3,తరంగాలు : మెదక్.**
మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పాపన్నపేట పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ వీరప్ప ఎచ్ సి- 1160 అనారోగ్యం కారణంగా 27-11-2024 నాడు మరణించారు. దివంగత హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భార్య నాగప్పబుజ్జమ్మ భద్రత కు ద్వారా విడుదలైన 8 లక్షల రూపాయల ఎక్సగ్రేషియాను మరియు విడో ఫండ్ 10 వేలు మరియు కార్పస్ ఫండ్ 50 వేల రూపాయలను చెక్ రూపంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దివంగత పోలీస్ అధికారి కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబనికి పోలీస్ శాఖ అండ ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందేవిధంగా ఏర్పాట్లు గావిస్తున్నామని అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మరియు ఆయా ఎ ఓ .జి.మణి మరియు సూపరిడెంట్ అనురాధ మరియు జూనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.




## కరాటే పోటీలో అరబిందో విద్యార్థుల ప్రభంజనం





**-వివిధ విభాగాలలో గోల్డ్,సిల్వర్ బ్రాంచ్ మెడల్స్ కైవసంఅభినంధించిన స్కూల్ డీన్ వీరన్న**

**వర్ధన్నపేట, మార్చి3,తరంగాలు :**
ములుగు జిల్లా మేడారం లో సూర్య షాటోకన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే అండర్ వివిధ విభాగాలలో వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన అరబిందో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనిభరిచి వివిధ మెడల్స్ కైవసం చేసుకున్నారని స్కూల్ డీన్ వీరన్న తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ డీన్ వీరన్న మాట్లాడుతూ ములుగు జిల్లా మేడారం లో వివిధ విభాగాలలో సూర్య షోటో కన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు సన్నిహిత వర్గాల సమాచారం మేరకు కరాటే టోర్నమెంట్లో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ టోర్నమెంట్లో కటాస్ విభాగంలో ఆర్ చోట సింగ్ అండర్ 11 ఇయర్స్ విభాగంలో సిల్వర్ మెడల్,జి దీక్షిత్ అండర్ 12 ఇయర్స్ విభాగంలో కట్ట సిల్వర్ మెడల్, ఈ దీక్షిత్ అండర్ 13 ఇయర్స్ విభాగంలో వైట్ బెల్ట్ గోల్డ్ మెడల్,ఎం సిద్దు అండర్ 13 ఇయర్స్ వైట్ బెల్ట్ విభాగంలో ఎస్ శ్రీమాన్ అండర్ 13 ఇయర్స్ వైట్ బెల్ట్ విభాగంలో బ్రాంచ్ మెడల్, ఆర్ కౌశిక్, ఏ తేజస్వి అండర్ 13 ఇయర్స్ వైట్ బెల్ట్ విభాగంలో బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఈ కరాటే టోర్నమెంట్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వివిధ పథకాలు సాధించడానికి కారకులైన కరాటే మాస్టర్ ఉలవకుండా చంద్రశేఖర్ మాస్టర్ కృషి అభినందనీయమని తెలిపారు.

## బోనమెత్తిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి,మార్చి 3,తరంగాలు:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో నిర్వహించిన శ్రీ కంఠమేహేశ్వర స్వామి పండుగ ఉత్సవాలలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని బోనమెత్తుకున్నారు. మైలారం గ్రామంలో గౌడ సంగమా ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు కళ్యాణ మహోత్సవానికి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బోనాల ర్యాలీలో పాల్గొని బోనమెత్తుకుని, గౌడ కులస్తులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కార్యక్రమంలో కలెక్టర్.

**మార్చి3,తరంగాలు :మెదక్.**
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం విద్యాశాఖ ఆధ్వర్యంలో. జిల్లాలో పగడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బెంగళూరు బృందంతో కలెక్టర్ సమావేశమయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్




ఇంటెలిజెన్స్ ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో బెంగళూరు బృందం పర్యటించి ఈ కార్యక్రమంలో సాఫ్ట్వేర్ లో సమస్యలను నివృత్తికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంగ్లీష్ ,తెలుగు సబ్జెక్టులలో నెలకొన్న సమస్యల గురించి కలెక్టర్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందానికి వివరించగా సమస్యలను నివృత్తి చేసి చర్యలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందం సభ్యులు అనంతి ఆకాష్, ప్రీతి తదితరులు పాల్గొన్నారు,

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

# స్నేహితులతో కలిసి నూతన దంపతులకు మొక్కలు బహూకరణ

**-హరిత మిత్ర అవార్డు గ్రహీత... దైద వెంకన్న.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 03 (తరంగాలు)**

నెల్లికుదురు విబి పంక్షన్ హాల్లో క్లాస్ మెంట్ స్నేహితుడు పిల్లి రాజు సంధ్య దంపతుల కొడుకు సాయిరాం. సుస్మితల వివాహానికి స్నేహితులందరు కలసి వెళ్ళి నూతన దంపతులను ఆశీర్వదించి. వారికి మొక్కలు బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు.హరిత మిత్ర అవార్డు గ్రహీత.మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ.రాబోయే భావితరాల కోసం నా జీవితాన్ని అంకితం చేసి గత 16 సంవత్సరాలుగా మొక్కలు నాటుతూ నాటిన మొక్కలకు నీరు పోస్తూ వాటిని సంరక్షిస్తూ ఇప్పటివరకు 16 లక్షల మొక్కలు నాటనాని అన్నారు. భావి తరాలకు స్వచ్ఛమైన ఆక్సీజన్ అందించాలని లక్ష్యంతో పెళ్లి రోజు గాని,పుట్టిన రోజు గాని ఒక ఆనవాయితీగా పెట్టుకొని ఎక్కడికైనా వెళ్లి వారికి మొక్కలతో శుభాకాంక్షలు తెలుపుతనాని అలాగే మన ప్రధాన మంత్రి గారి అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని వారి పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక లక్ష మొక్కలు నాటాలని సంకల్పముతో ఇప్పటి వరకు 5500 మొక్కలు నాటనాని తెలిపారు.రాబోయే భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మీ బాధ్యతగా ఒక మొక్క నాటాలని కోరుతున్నాను. రోజు రోజుకు పెరిగి పోతున్న కలుష్యాన్ని రక్షించు కోవాల్సిన భాధ్యత కూడ మన అందరి పైన ఉన్నదని తెలిపారు. నేను ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని నావంతుగా కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని నవీన్,నాగన్న,శ్రీనివాస్ గౌడ్,మల్యాల నరసన్న,సట్ల అశోక్,రమేష్,వెంకన్న లు పాల్గొన్నారు.

# పాల రైతుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

**-సిపిఐ మరియు రైతు సంఘం డిమాండ్**



**ఆలేరు ఆర్సీ, మార్చి 03(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోగల మదర్ డైరీ విజయ డైరీలలోని పాల సెంటర్లకు పాలు పోస్తున్న రైతుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయం ఇన్వార్డుతో పాటు మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు మేనేజర్ పంచెద్దుల దశరథలకు సిపిఐ పార్టీ మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోగల మదర్ డైరీ విజయ డైరీలకు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అధిక సంఖ్యలో పాల ఉత్పత్తి పెంచి ఇట్టి సెంటర్లకు పాలు సరఫరా చేస్తున్నారు. నెలలో రెండు పర్యాయములు ఇవ్వవలసిన బిల్లులు ఇవ్వడం లేదు. మార్చి 1 వ తేదీన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పాల ఉత్పత్తిదారుల రైతుల మహాసభ యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెంలో జరిగింది.సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు. ఈ మహాసభలో మదర్ డైరీ మరియు విజయ డైరీలు అవకతవకలు ఇబ్బందులు పెడుతున్న విషయాలపై మహాసభలో రైతులు మాట్లాడినారు. రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ దృష్టికి తీసుకువచ్చారు. గత 10 సంవత్సరాలుగా రైతులు పాల ఉత్పత్తిదారుల సమస్యల కొరకు సంఘాలు ఏర్పాటు చేసి కొల్లూరు రాజయ్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్యవేక్షణ చేస్తున్నారు. పైన పేర్కొన్న రెండు పాల డైరీలు గత 4-5 మాసాల నుండి రైతులకు బిల్లులు చెల్లించుటలేదు. రైతులకు రావాల్సిన బోనస్ లు చెల్లించడం లేదు. లీటర్ పాల ధర కూడా తగ్గించినారు. పాల ఉత్పత్తిదారులకు డైరీలు పాలకవర్గాలు వడ్డీ లేకుండా పాడి గేదెలను కొనుగోలు చేయడానికి రుణాలు ఇవ్వాలి. సబ్సిడీ పైన దానా సరఫరా చేయాలి. యాదగిరిగుట్ట దేవస్థానానికి విచ్చేసిన ముఖ్యమంత్రి పెండింగ్ బిల్లులు రైతులకు ఇవ్వాలని 50 కోట్ల రూపాయలు విడుదల చేస్తానని ప్రకటించారు. వెంటనే రైతుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. గత ప్రభుత్వం 4 రూపాయలు ఇన్సెంటివ్ ఇచ్చిందని ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇట్టి సమస్యలన్నీ కూడా పరిశీలించి పరిష్కరించాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిగురుల లింగం, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ మరియు దేవి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**వరంగల్ ప్రతినిధి,మార్చి 3,తరంగాలు :**

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదన కలెక్టర్ జి సంధ్యారాణి, తో పాటు పాల్గొన్నారు.ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు (88) రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎక్కువగా భూ సంబంధిత సమస్యల పై 23 దరఖాస్తులు కలెక్టరేట్ సూపర్డెంట్ 15, జిల్లా వ్యవసాయ శాఖ 11, జిడబ్ల్యూ ఎం 2, డిసి ఎస్ఓ 5 దరఖాస్తులు వచ్చాయని,మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయని అన్నారు.ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించలేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించలేదో దరఖాస్తుదారునికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.లేని ఎడల వచ్చిన దరఖాస్తు మళ్లీ మళ్లీ వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా అధికారులు గ్రీవెన్స్ పోర్టల్ లో ఉన్న వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఓ నీరజ, డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మస్తీ రంగోలి పోస్టర్ ఆవిష్కరణ

**మస్తి రంగోలి పోస్టర్ ను ఆవిష్కరించిన మహబూబాబాద్ శాసనసభ్యులు... డా" భూక్యా మురళీ నాయక్.**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 03 (తరంగాలు)**

నిన్న మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో ఈ నెల 14 తేది న జరగబోయే హెూలీ పండగ సందర్భంగా హెూలీ మస్తి రంగోలి పోస్టర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. హెూలీ మస్తి రంగోలి వేడుకను 14 మార్చి శుక్రవారం రోజున ఉదయం 8 గంటలకు జరుగుతుంది ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ వారి సతీమణి ఉమా మురళీ నాయక్ పాల్గొంటున్నారు.

# మహబూబాబాద్ లోని రైల్వే మూడో లైన్ పనుల పరిశీలన

**నూతన రైల్వే మూడో లైన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయండి.. అధికారులతో ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 03 (తరంగాలు)**

నిన్న మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో కాజీపేట నుంచి విజయవాడ వరకు ఏర్పాటు చేసిన రైల్వే మూడో లైన్ పనులను మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ తో పాటు పలువురు అధికారులు మహబూబాబాద్ రైల్వేస్టేషన్లో పరిశీలించారు.రైల్వే అమృత్ పథకం కింద చేపట్టిన పనులను, రైల్వే స్టేషన్ ను, పరిశీలించి పలు సూచనలు చేశారు. నూతన మూడో లైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులను నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మార్కెట్ వైస్ చైర్మన్, మాజీ వార్డ్ కౌన్సిలర్లు, రైల్వే అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహేశ్వర్ రెడ్డి రాజకీయాలు మానుకొని చిలక జోస్యం చెప్పుకో...

**టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి,3మార్చి, తరంగాలు :**

బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి సీఎం మార్పుపై చేసిన వ్యాఖ్యలను కొట్టిపారేస్తున్నట్లు టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణకు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మరో 10 సంవత్సరాలు ప్రజా పాలన అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.బిజెపిలో అధ్యక్ష పదవి పై రభస మొదలైందని అందుకే గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు పొమ్మన లేక పొగ పెడుతున్నారని దుయ్యపట్టారు.మహేశ్వర్ రెడ్డి రాజకీయాలు మానుకుని చిలక జోస్యం చెప్పుకుంటే మంచిదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పై మరోసారి నోరు జారితే మీ నియోజకవర్గ ప్రజలు రానున్న రోజుల్లో నిన్ను చిలక జోష్యానికే పరిమితం చేస్తారని వెంకట రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శ..



**తరంగాలు/సంగెం**
కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని ఓ ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సంగెం మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు నాగార్జున శర్మను ఆదివారం రోజున పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# తుమ్మల నర్సయ్య సేవా సమితి గౌరవ అధ్యక్షుల జన్మదిన వేడుకలు

### ఘనంగా 64వ జన్మదినోత్సవం జరుపుకుంటున్న బండారు నరసింహ రెడ్డి





**ఆలేరు ఆర్సీ, మార్చి 03(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూర్ గ్రామం సోమవారం రోజు తుమ్మల నరసయ్య సేవా సమితి గౌరవాధ్యక్షులు బండారు నరసింహారెడ్డి 64వ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన మాజీ ఎంపీపీ చిట్టిరెడ్డి జనార్ధన్ రెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు మరియు యాదవ సంఘం అధ్యక్షుడు కసిర బోయిన లింగయ్య, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, అరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల సత్యనారాయణ, ఆవుల అంజయ్య, మాజీ ఎంపిటిసి పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, కాంగ్రెస్ యూత్ నాయకులు కోయగూరి మధు, ఎలిమినేటి సంతోష్, మీసాల మచ్చగిరి, మహేష్ ,ఈకార్యక్రమాన్ని తుమ్మల నరసయ్య సేవా సమితి కార్యదర్శి పిట్టల సుధాకర్ ఆధ్వర్యంలో బండారు నరసింహ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# అవినీతి రెవెన్యూ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

### -పూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామల్ల సత్యం



**ఖమ్మం,మార్చి 3, తరంగాలు :**
అవినీతి రెవెన్యూ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని పూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామల్ల సత్యం డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని రెవెన్యూ శాఖలో అవినీతి, అక్రమాల బాగోతం గురించి గత నెలరోజుల నుండి వరుస కథనాలు ప్రచురిస్తున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకుండా, సస్పెండ్ చేయకుండా వేడుక చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి రెవెన్యూ కార్యాలయంలోనే విధులు నిర్వహించడం వెనక ప్రజాప్రతినిధుల అండదండలు బాగానే ఉన్నట్లు తెలుస్తుందని, అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా పట్టాలు, పాస్ పుస్తకాలు జారీ చేస్తున్న అవినీతి అధికారులను సస్పెండ్ చేయకుండా అడ్డుపడుతున్న రాజకీయనాయకులు ఎవరో కూడా తెలాలన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఏజెన్సీ ప్రాంతంలో దళితులకు, గిరిజనులకు అన్యాయం జరగకుండా నాన్ ట్రైబ్స్ కు పట్టాలు వరుసగా జారీ చేస్తున్న వారిని క్షమించరాదు.వారిని వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ పూలే అంబేద్కర్ యువజన సంఘం తరపున డిమాండ్ చేశారు.యువజన సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు కూడా సిద్ధమవుతామని రాష్ట్ర ఉపాధ్యక్షులు దమళ్ళ సత్యనారాయణ, రాములు,

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు తీసుకోవాలి





**-రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి.**
**-రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి.**
**-ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు.**
**-రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్ధవంతంగా వినియోగించాలి.**
**-యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్.**
**-చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 03 (తరంగాలు)**
సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి, లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు.భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్ధవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు.యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు.సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు.రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పై విషయాల గురించి సమావేశం నిర్వహించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు గురుకులాలు రెసిడెన్షియల్ పాఠశాలలను రెగ్యులర్ గా చెక్ చేయాలని, జిల్లాలోని ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్ లను తనిఖీ చేసేందుకు టాస్క్ ఫోర్స్ తనిఖీలు నిర్వహించాలన్నారు,ఈ సమావేశంలో ఎలక్ట్రిసిటీ, వ్యవసాయ, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిస్టరీ హత్య కేసును చేధించిన పోలీస్ అధికారులకు నగదు పురస్కారం



**వరంగల్ ప్రతినిధి,మార్చి 3, తరంగాలు :**
గత రెండు సంవత్సరాలు మిస్టరీగా మిగిలిపోయిన కేసును చేధించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పరకాల ఏసిపి సతీష్‌బాబుతో పాటు శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్‌లను వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందిస్తూ నగదు పురస్కారాలను అందజేశారు. వివరాల్లోకి వెళితే రెండు సంవత్సరాల క్రితం పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో జరిగిన ఓ వృద్దురాలి హత్యకేసులో నిందితులు పట్టుకొవడంలో ఎలాంటి క్లూస్ పరకాల పోలీసులకు లభించకపోవడంతో పాటు పరకాల పోలీస్ స్టేషన్ పలువురు ఇన్స్పెక్టర్లు పలుమార్లు బదిలీ కావడంతో ఈ కేసు ఓ మిస్టరీగా నిలిచిపోవడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ అప్పంగించడం జరిగింది. దీనితో పరకాల ఏసిపి పర్యవేక్షణలో ఈ హత్య కేసు దర్యాప్తు చేపట్టిన రంజిత్ కొద్ది రోజుల్లోనే హత్యకు గురైంది శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామస్తురాలిగా గుర్తించడంతో పాటు బంగారు అభరణాల కోసం అదే గ్రామానికి చెందిన ఇంటి రాజిరెడ్డి హత్య గురైన వృద్దురాలిని తీసుకవెళ్ళి ధర్మారం గ్రామ శివారులో దారుణంగా హత్య చేసినట్లుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యాప్తులో బయటపటడంతో వృద్దురాలని హత్య చేసిన రాజిరెడ్డిని



గత నెలలో పరకాల పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్ తరలించారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో వుంది పోలీసులకు ఓ సవాలుగా నిలిచిన ఈహత్యకేసును ఛేదించడంలో ప్రతిభ కబరిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ నగదు పురస్కారాలను అందజేసారు. ఈ కార్యక్రమములో డిసిపి రవీందర్ పాల్గోన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం

**-ఈ నెల 15న భువనగిరిలో జరిగే మహాప్రదర్శనకు విచేస్తున్న ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలి**

**-ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా చేయాలి.మాదిగలకు కమిషన్ నివేదిక ప్రకారం 11% కేటాయించాలి**

**-మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు 2 పదవులు కేటాయించాలి**

**-మార్చి 4 నుండి 10 వరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో ప్రదర్శనలు చేపట్టాలి**



**ఆలేరు ఆర్సీ, మార్చి 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ శాస్త్రీయ బద్దంగా అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన 11శాతం అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఈ నెల 4 నుండి 10వరకు మండల, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో వివిధ రూపాలతో ప్రదర్శనలు చేయాలి అని పిలుపునిస్తూ మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులను కేటాయించాలి అని డిమాండ్ చేయడం జరిగింది.ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేసి మాదిగలను మోసం చేయాలని చూస్తున్న కొంత మంది వర్గీకరణ వ్యతిరేక శక్తులకు గుణపాఠం చెప్పడానికి ఈ నెల 15న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే మహా ప్రదర్శనకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొంటారు. కావున అన్ని మండల, గ్రామాల నుంచి మాదిగ మరియు మాదిగ ఉప కులాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలి అని పిలుపు నివ్వడం జరిగింది. ఎంఎస్పీ జిల్లా నాయకులు గోసంగి పరమేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ, జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ,సీనియర్ నాయకులు గట్టు శ్రీనివాస్ మాదిగ,బొట్ల దేవదాస్ మాదిగ, భూడిద సురేందర్ మాదిగ,ఆడేపు శ్రీనివాస్ మాదిగ,గట్టు రాములు మాదిగ,పందుల భిక్షపతి మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ,ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ, గోపి నాగరాజు మాదిగ,వద్దిగళ్ల రాజు మాదిగ,గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ లతోపాటు ఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష

**నర్సంపేట ఫిబ్రవరి 03 తరంగాలు:** మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కొత్త లక్ష్మీనారాయణ మూడు రోజుల జైలు శిక్షతోపాటు 1000 రూపాయల జరిమానా విధించినట్లు నర్సంపేట సర్కిల్ ఇన్స్ పెక్టర్ డి. రమణమూర్తి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ చెన్నరావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన అరవింద్ మరియు నర్సంపేటకు చెందిన నాగరాజు మద్యం సేవించి వాహనం కదుపుతో పోలీస్ చెకప్ లో భాగంగా పట్టు పడగా వారిని కోర్టులో హాజరు పరచగా ఇద్దరికీ మూడు రోజుల జైలు శిక్షతోపాటు 1000 రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని జైలుకు తరలించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్ పెక్టర్ రమణమూర్తి తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ, మార్చి 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న మంద రామచంద్రయ్య కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరామర్శించారు. రామచంద్రయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. రైతులు ప్రజలందరూ ఆత్మస్థైర్యంతో ఉండాలన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి





**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 3, (తరంగాలు):** ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు పరీక్షలను రాయాలని అవోపా (ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ) మండల శాఖ అధ్యక్షులు సురేష్ సూచించారు. మండలంలోని టీబీ తండా శివారులో గల మా ఇల్లు ప్రజాధరణ ఆశ్రమంలోని ఇంటర్ ,టెన్త్ చదువుచున్న విద్యార్థులకు సోమవారం అవోపా మండల శాఖ పరీక్షల మెటిరీయల్ ను అందచేసింది. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు గాదె ఇన్నయ్య పుష్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో అవోపా అధ్యక్షులు మాట్లాడుచూ విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఎవరైతే సమయాన్ని వృధా చేయకుండా ఇష్టపడి చదువుతారో వారే విజయపథానికి చేరుకుంటారని, ఆత్మ విశ్వాసం కోల్పోకుండా విద్యార్థులు పరీక్షలను రాయాలని సూచించారు. సేవా కార్యక్రమంలో భాగంగా అవోపా మండలంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ నిర్వాహకురాలు గాదె పుష్ప మాట్లాడుచూ ఆశ్రమంలోని విద్యార్దులకు అవోపా మండలశాఖ వారు ప్రతి ఏడాది పరీక్షల మెటీరియల్ ను అందిస్తున్నట్లు ఆమె విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అవోపా ఉపాధ్యక్షులు బెలిదె చందర్ ,దొడ్డ రాజ్ కుమార్ ,దాంశెట్టి సోమన్న, బోనగిరి శ్రవణ్ కుమార్ , బజ్జూరి సంతోష్ ,బజ్జూరి సుధీర్ , బెలిదె హరిశంకర్ , పట్టూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రవి కుటుంబానికి అండగా ఉంటాం

**పరకాల డిపో మేనేజర్ రవిచందర్**


**రవి కుటుంబానికి 30 వేల ఆర్థిక సాయం**



**గణపురం మార్చి 03 తరంగాలు:** ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన పుప్పాల రవి కుటుంబానికి అండగా ఉంటామని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచంద్ర అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలో రవి కుటుంబాన్ని ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి డిఎం పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం రూ. 30 వేల ఆర్థిక సాయాన్ని రవి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి అకాల మృతి తమను కలిచివేసిందని, సౌమ్యుడిగా పేరున్న ఆయన మృతి చెందడం దురదృష్టకరమని ఆవేదన చేశారు. రాబోయే రోజు ల్లో వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి బాబురావు, ఏ డి సి రమణ తదితర ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారు.

# కోటగుళ్ళను సందర్శించిన దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్ పెక్టర్ కవిత

**స్వామి వారికి ప్రత్యేక పూజలు**





**గణపురం మార్చి 3 తరంగాలు:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను సోమవారం రాత్రి దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్ పెక్టర్ నందనం కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆమెను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఇన్స్ పెక్టర్ కవితను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మలి దశ తెలంగాణ ఉద్యమకారుల ఇంటి స్థలం గురించి కలెక్టర్ కు వినతి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 03 (తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలం,25000 వేల పింక్షన్ సాధాన కై మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సానుకూలంగా స్పందించిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. మానుకోటలో గవర్నమెంట్ భూమి వందలాది ఎకరాలు ఉంది,అందులో తెలంగాణ సాధన కోసం తమ జీవితాన్ని త్యాగం చేసి జైలు జీవితాన్ని అనుభవించి ఎన్నో అటు పోట్లు ఎదురకున్న తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు కేటాయించాలని వారిని కోరినాము. తదనంతరం మహబూబాబాద్ శాసనసభ్యులు డా”భూక్య మురళి నాయక్, పార్లమెంట్ సభ్యులు పోలిక బలరాం నాయక్ కలిసి విన్నవిస్తామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి సుధాకర్, దార్ల శివరాజు, హైమద్ ఖాన్, పుచ్చకాయల రామకృష్ణ, మంగళంపల్లి రాజకుమార్, సాయి, అంబాల కుమార్, తక్కలపల్లి శ్రీనివాస్,చెక్కల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# వెల్మజాల గ్రామంలో శివాలయం ప్రారంభోత్సవం

**-పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**





**ఆలేరు ఆర్సీ, మార్చి 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మాజల గ్రామంలో సోమవారం రోజున శివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షామయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సహచర ఎంపీలను సత్కరించిన ఎంపి రవిచంద్ర



**హైదరాబాద్,మార్చి 3, తరంగాలు :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సహచర ఎంపీలు బీద మస్తాన్ రావు,సుభాశిష్ కుంతియాలను శాలువాలతో సత్కరించారు.ఎంపీ రవిచంద్రకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మస్తాన్ రావు,ఒడిషా నివాసి కుంతియాలు రాజ్యసభ సభలో సహచర సభ్యులు సోమవారం మధ్యాహ్నం ఎంపీ వద్దిరాజు బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించారు.

# ప్రధాని మోడీ ప్లెక్సీ కి బిజేపీ శ్రేణుల పాలాభిషేకం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 03 (తరంగాలు)**
మానుకోట పట్టణ అధ్యక్షులు వెన్నమల్ల అజయ్,రూరల్ మండలం అధ్యక్షుడు బానోతు జహిందర్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలోని మామునూరు ప్రాంతంలో విమానాశ్రయాం మంజూరు హర్షిస్తూ, మానుకోట ముత్యాలమ్మ గుడి సెంటర్ లో భారతప్రధాని నరేంద్రమోడీ ప్లెక్సీ కి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మణరావు, శ్యామ్ శర్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు గడ్డం అశోక్, జిల్లా నాయకులు మోసంగి మురళి, ధార ఇందు భారతి, ఓర్స్ పద్మ, సంపత్ రావు, భద్రయ్య, పట్టణ నాయకులు వెన్నమల్ల సందీప్, నరేష్, బాలు, శ్యామ్, యశ్వంత్, అభి, రాము, సరోజ, హిమేందర్ తదితరులు పాల్గొన్నారు

# గుగులోతు గోవిందు భౌతికయానికి నివాళులు






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 03 (తరంగాలు)**
కురవి మండలంలోని పెద్దతండా మాజీ ఉపసర్పంచ్ గుగులోత్ విజయ్ కుమారుడు,సత్యవతి రాథోడ్ మేనల్లుడు గోవింద్ ప్రమాదవశాత్తు హైదరాబాద్ లో మరణించడంతో, నిన్న పెద్దతండా లోని వారి నివాసానికి చేరుకొని గుగులోత్ గోవింద్ భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి,శాసన మండలి బి ఆర్ ఎస్ పార్టీ విప్ శ్రీమతి సత్యవతి రాథోడ్.కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పి చైర్మన్ కుమారి అంగోత్ బిందు,స్థానిక మాజీ సర్పంచ్ గుగులోత్ వనజ శ్రీరామ్, సతీష్ రాథోడ్,మన్యు ప్యాట్నీ,జగదీష్ నాయక్,రఘు రాం,బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికురాలిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు**



**కేసముద్రం, మార్చి03, (తరంగాలు):**
మున్సిపాలిటీ కార్మికురాలిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు డిమాండ్ చేశారు.సోమవారం కేసముద్రం మునిసిపాలిటీ కార్యాలయం ముందు సిఐటియు అనుబంధ మున్సిపాలిటీ కార్మికుల మండల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్ అధ్యక్షతన జరిగిన ధర్నాకు సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు ,సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్ ముఖ్య దళితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని అమీనాపురం ఎస్సీ కాలనీలో విధులు నిర్వహిస్తున్న కొమ్ము యాదమ్మ పై చెప్పుతో దాడి చేసి గాయపరిచిన అదే కాలనికి చెందిన సింగారపు కవిత ను తక్షణమే అరెస్టు చేయాలని అన్నారు.గతంలో కూడా మున్సిపాలిటీ కార్మికులపై కవిత, దుర్భాషలాడిన సంఘటనలు ఉన్నాయని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కవిత పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సింగారపు యాకమ్మ ,కుమారస్వామి, రాజు ,శంకర్ ,కృష్ణ ,ప్రశాంత్, బిర్రు కనక లక్ష్మి ,టేకుల శ్రీనివాస్ ,సుంచు శ్రావణ్, లింగాడపు యాకయ్య, కొమ్ము భాస్కర్, తేళ్ల సంజీవ, దుర్గం వెంకన్న, కొంగర సౌందర్య, కవిత, లక్ష్మి ,సత్తమ్మ, కే యాకమ్మ,బానోతు వీరన్న,పట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణి





**పసునూరి రఘు ను అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు**

**చెన్నారావుపేట మార్చి 3 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న 38 మంది విద్యార్థులకు చెన్నారావుపేట వాస్తవ్యులు పసునూరి రఘు పరీక్ష ప్యాడ్లు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల శ్రేయస్సు కొరకు పరీక్షల మెటీరియల్ పంపిణీ చేయడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. మెకానిక్ గా పని చేసుకుంటూ తన సంపాదనలో కొంత భాగము వితరణ చేయడం మిగతా వారికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.దాత పసునూరి రఘు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిగా పేద విద్యార్థులకు చేయూతను అందిస్తున్నానన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థానానికిచేరుకోవాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ తో పాటు ఇతర పుస్తకాలను కూడా తనవంతుగా అందజేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో పసునూరి రఘుతో పాటు పి. సామ్యూల్ కె.వంశీ, ఉపాధ్యాయులు శ్రీరామ్ సునీత, రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ .ఉదయ్ కుమార్, ఎల్ మొగిలి, సిహెచ్ మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎంపి గోపాల వెంకట్ రెడ్డి కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చేయూత





**-రూ 5,వేలు ఆర్థిక సహాయం అందజేత**
**-వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి**
**-కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్**

**కేసముద్రం, మార్చి 03,(తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామంలో గ్రామీణ వైద్యుడు ఆర్.ఎం.పి గోపాల వెంకటరెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి తమ్ముడు శ్రీనివాస్ రెడ్డి సమ్మి గౌడ్ క్లాస్ మెంట్ కావడంతో వారితోపాటు కలిసి డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రూ 5000/-(ఐదు వేలు )ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాట్లాడుతూ.మండల కేంద్రంలోని నిరుపేదలకు, కులమతాలకతీతంగా నిస్వార్ధమైన సేవలందిస్తూ పేదల పక్షాన అండగా నిలుస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్ కుమార్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్,నరేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, మునిష్ గౌడ్,తండ మహేష్,అశోక్,శ్రీనివాస్, చారి,ఐలయ్య,సురేష్, రెడ్డి,నాగరాజు,మురళి, దీపక్,శ్రీను,అరవింద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**-ఎస్సారెస్పీ నీళ్ల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న ఆకేరు వాగు ప్రాంత రైతులు**
**-రైతుల సమస్యలు తెలుసుకొని వెంటనే స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పర్వతగిరి,మార్చి 3(తరంగాలు):**
పర్వతగిరి మండలం రావూరు గ్రామంలోని ఆకేరు వాగుపై ఉన్న చెక్ డ్యామ్ ఎండిపోయి ఆ గ్రామ రైతులు సాగునీరు రాక,చేతికి వచ్చిన పంట ఎండిపోతుందని బిక్కు బిక్కు మంటూ ఎదురు చూస్తున్న రైతులకు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అండగా నిలిచారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీలకు అతీతంగా అన్నదాత కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు అధికారులతో ఫోన్లో మాట్లాడి నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ...వర్ధన్నపేట నియోజకవర్గం లో ఎండాకాలం కూడా చెరువులు మత్తడి పడేవని, ఆకేరు వాగు చెక్ డ్యామ్ ఎప్పటికి నీటితో కళకళ లాడుతుండేదని ఈ చెక్ డ్యామ్ మీద కొత్తపల్లి, ల్యాబర్తి, బంధనపల్లి, కొత్తూరు, రోళ్ళకల్, రావూరు, పర్వతగిరి, కల్లెడ, అన్నారం,సోమారం, జమస్థాన్ పురం, మడిపల్లి, గుర్తూరు గ్రామాలకు చెందిన రైతులు ఈ నీళ్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగు చేస్తున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం మరియు స్పందించి అన్నదాత పొలాలకు నీళ్లు విడుదల చేయాలని కోరారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో పాటు మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,మాజీ ఎంపీపీ కమలా పంతులు,మాజీ సర్పంచులు చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, బండి సంతోష్,ఆమడగాని రాజు యాదవ్, విజయ్, మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు,మాజీ ఉపసర్పంచ్ లు ఆమ్లా నాయక్, నరేష్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, యాకయ్య,చింతల శ్రీనివాస్,బూర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్ పి. చంద్రశేఖర్ రెడ్డి



**మహేశ్వరం, మార్చి 3,తరంగాలు :** కోళ్ల పడకల్ మెయిన్ రోడ్డు నుండి దిలావర్ గూడ స్మశాన వాటిక వరకు ఎన్ ఆర్ జీ ఎస్ మండల నిధులతో 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను మాజీ ఎంపీటీసీ హనుమగల్ల చంద్రయ్య తో కలిసి మాజీ సర్పంచ్ పి. చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో గ్రామానికి ఎన్నో నిధులను తీసుకొని వచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శేఖర్, బండ కుమార్, యాదయ్య, స్వామి, శేఖర్, బుచ్చయ్య, శ్రీశైలం గ్రామ పెద్దలు పాల్గొన్నాం

## కుల గణన సర్వే వైఫల్యానికి ప్రభుత్వానిదే బాధ్యత

**బి సి సంక్షేమ సంఘం నాయకులు తెల్ల హరికృష్ణ**



**కూకట్ పల్లి మార్చి 3,తరంగాలు :** రాష్ట్రం లో చేపట్టిన కుల గణన సర్వే వైఫల్యానికి కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యతని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ అన్నారు. గతంలో పాల్గొనని 3.56 లక్షల కుటుంబాల కోసం ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు నిర్వహించిన బీసీ కుల గణన సర్వేలో ఎంత మంది పాల్గొన్నారో వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లోని వారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కొట్టే వేణు, రాహుల్ తేజ, తెల్ల చంద్రశేఖర్, దండే శ్రీకాంత్, కొట్టే మహేష్, వీరు, నర్సింగ్, శ్రీనివాస్ తో కలిసి నిర్వహించిన సమావేశంలో ఈ విధంగా చర్చించుకొని మాట్లాడడం జరిగింది, కుల గణన సర్వేపై విస్తృత ప్రచారం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు సర్వే దరఖాస్తు ఫారాలు హోటల్ లో పేపర్ ప్లేట్లుగా, ప్రభుత్వ కార్యాలయంలో చిత్తు కాగితాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలి





-క్రీడలతో శారీరక,మానసిక ఉల్లాసం

-ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుంది

-గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన

-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, మార్చి 3,తరంగాలు :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతీఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని,క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో పాల్గొనాలన్నారు. తద్వారా



శారీరకంగా దృఢంగా ఉండటానికి దోహదపడుతుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు బహుమతుల దాతలుగా లేతకుల రంగారెడ్డి, దశరథ రామ్ రెడ్డి, కోల నాగరాజు గౌడ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, మేనేజ్మెంట్ కమిటీ నాయకులు బుల్లెంగల శ్రీనివాస్, గౌతమ్ రెడ్డి, గబ్బెట ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభాస్ సరసన నటించనున్న భాగ్యశ్రీ బోర్సే

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ ప్రాజెక్ట్ తర్వాత వరుసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.




# హైప్‌ను పెంచుతున్న ప్యారడైజ్

వరుస విజయాలతో దూసుకుపోతున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేశారు. నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ హిట్3 సినిమాకోసం ప్రేక్షకులు ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. హిట్ సినిమాల సిరీస్ లో ఇప్పటివరకు విడుదలైన రెండు సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు హిట్ 3తో వస్తున్నారు. శైలేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇటీవలే ఓ టీజర్ ను విడుదల చేశారు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ఈ సినిమాలో కనిపించనున్నాడు నాని. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత మరో యాక్షన్ ఎంటర్టైనర్ తో ప్రేక్షకులను పలకరించనున్నాడు. దసరా సినిమాతో మాస్ హీరో ఇమేజ్ సొంతం చేసుకున్నాడు నాని. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ హిట్ గా నిలిచింది. కానీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ గా దసరా సినిమా నిలిచింది. ఇక ఇప్పుడు మరోసారి శ్రీకాంత్ తో కలిసి సినిమా చేస్తున్నాడు నాని. ఈ సినిమాకు ది ప్యారడైజ్ అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమా నుంచి గ్లింప్స్ ను విడుదల చేశారు. నాని మరోసారి తెలంగాణ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. దసరా సినిమాలో తెలంగా యాసలో మాట్లాడిన నాని ఇప్పుడు మరోసారి తెలంగాణ యాసలో అదరగొట్టనున్నాడు. తాజాగా విడుదల చేసిన వీడియో చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. 'ఇది కడుపు మండిన కాకుల కథ.. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పోసి పెంచిన ఒక జాతి కథ' అంటూ ఈ వీడియోలో వచ్చిన డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. అలాగే నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. త్వరలోనే ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ రానున్నాయి.



# ఎంత రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ హీరోతో నటించను

దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్. అత్యధిక పారితోషికం తీసుకునే సినీతారలలో ఆమె ఒకరు. నయనతార.. సౌత్ ఇండస్ట్రీని ఏలేసిన అమ్మడు. తెలుగు, తమిళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం తన భర్త, పిల్లలతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే మరోవైపు సినిమాల్లోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే.. నయనతార రూ.100 కోట్లు ఇచ్చిన ఓ హీరోతో నటించనని ముఖం మీదే చెప్పేసిందట. షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ సీనియర్ బ్యూటీ, ఆ సినిమాతో సూపర్ డూపర్ హిట్ సాధించింది. ఆ తర్వాత నయనతారకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం కేజీఎఫ్ స్టార్ యష్‌తో కలిసి టాక్సిక్ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా కోసం పాన్ ఇండియా అభిమానులు ఎదురుచూస్తున్నారు. కానీ ఈ సినిమా షూటింగ్, వివరాలను చాలా గోప్యంగా ఉంచారు. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి నటిస్తున్నారని సమాచారం. మలయాళ గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార పాత్ర చాలా ముఖ్యమైనదని తెలుస్తోంది. జవాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నయన్.. ఈ మూవీ తర్వాత తన పారితోషికం మరింత పెంచిందని టాక్. అయితే ఓ హీరోతో మాత్రం రూ.100 కోట్లు నటించనని చెప్పేసిందట. అతడు మరెవరో కాదు.. శరవణన్. ది లెజెండ్ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు. 2022లో విడుదలైన ఈ సినిమా అంతగా హిట్ కాలేదు. అయిత తన సినిమాలో నయనతారను కథానాయికగా తీసుకోవాలని చాలా ప్రయత్నాలు చేశాడట. కానీ నయన్ అందుకు ఒప్పుకోలేదు. నయనతారకు బదులుగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా శరవణన్ సరసన హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపికా పదుకొనే, అలియా భట్ అత్యధికంగా పారితోషికం తీసుకుంటున్నారు. కానీ రూ.100 కోట్లు ఇచ్చినా అతడి పక్కన నటించనని నయన్ చెప్పినట్లు వార్తలు నెట్టింట హల్చల్ అవుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు నయన్ స్పందించలేదు.






# హైప్‌ను పెంచుతున్న ప్యారడైజ్

వరుస విజయాలతో దూసుకుపోతున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేశారు. నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ హిట్3 సినిమాకోసం ప్రేక్షకులు ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. హిట్ సినిమాల సిరీస్ లో ఇప్పటివరకు విడుదలైన రెండు సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు హిట్ 3తో వస్తున్నారు. శైలేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇటీవలే ఓ టీజర్ ను విడుదల చేశారు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ఈ సినిమాలో కనిపించనున్నాడు నాని. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత మరో యాక్షన్ ఎంటర్టైనర్ తో ప్రేక్షకులను పలకరించనున్నాడు. దసరా సినిమాతో మాస్ హీరో ఇమేజ్ సొంతం చేసుకున్నాడు నాని. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ హిట్ గా నిలిచింది. కానీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ గా దసరా సినిమా నిలిచింది. ఇక ఇప్పుడు మరోసారి శ్రీకాంత్ తో కలిసి సినిమా చేస్తున్నాడు నాని. ఈ సినిమాకు ది ప్యారడైజ్ అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమా నుంచి గ్లింప్స్ ను విడుదల చేశారు. నాని మరోసారి తెలంగాణ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. దసరా సినిమాలో తెలంగా యాసలో మాట్లాడిన నాని ఇప్పుడు మరోసారి తెలంగాణ యాసలో అదరగొట్టనున్నాడు. తాజాగా విడుదల చేసిన వీడియో చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. 'ఇది కడుపు మండిన కాకుల కథ.. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పోసి పెంచిన ఒక జాతి కథ' అంటూ ఈ వీడియోలో వచ్చిన డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. అలాగే నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. త్వరలోనే ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ రానున్నాయి.


# నాలుగు పదుల వయస్సులో అందం తగ్గని ఖడ్గం హీరోయిన్

ఖడ్గం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు అంత సులువుగా మరిచిపోలేరు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజు ఈ సినిమా తప్పక ప్రసారం కావల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కించగా, ఇందులో హీరో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, రవితేజ, బ్రహ్మాజీ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక కథానాయికలుగా సోనాలి బింద్రే, సంగీత నటించారు. ఇక చిత్రంలో ఓ భామ స్పెషల్ అట్రాక్షన్‌గా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె మరెవరో కాదు కిమ్ శర్మ. ముసుగు వెయ్యొద్దు మనసు మీద అంటూ వచ్చే పాటతో ఓ ఊపు ఊపేసిన ఈ చిన్నది తెలుగు అడియన్స్ హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. అయితే చాలా మంది తారలు కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు సినీ పరిశ్రమ నుండి మెల్లగా తప్పుకుంటున్నారు. ఆ కోవలో కిమ్ శర్మ కూడా ఒకరు.ఖడ్గం చిత్రంలో శ్రీకాంత్ వెంటపడినఈ అమ్మాయి ఖడ్గం సినిమాలో వన్ ఆఫ్ ది బెస్ట్ రోల్ లో నటించింది. రామ్ చరణ్ నటించిన మగధీర చిత్రంలో కూడా ఈ భామ స్పెషల్ సాంగ్‌తో అదరగొట్టేసింది. అయితే ఎందుకో ఈ మధ్య తెలుగు సినిమాలలో కనిపించడం లేదు. బాలీవుడ్‌లో సెటిల్ అయిందని తెలుస్తుండగా, అక్కడ పలు సినిమాలతో పాటు స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. కిమ్ శర్మ.. బీటౌన్ నటుడు హర్షవర్ధన్ రానాతో ప్రేమాయణం సాగించినట్టు అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ఇద్దరు పలు మార్లు బయట జంటగా కనిపించారు. అయితే ఏం జరిగిందో ఏమో కాని ఈ ఇద్దరు విడిపోయారు.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com